# తేజస్వి - క్రీడా/సినిమా


తెలుగు దినపత్రిక

ఆదివారం, 11 అక్టోబర్ 2026 | క్రీడలు – సినిమా


## మ్యాచ్ ఓడిపోయినా ఇషాన్ కిషన్ అరుదైన ఫీట్

**వెస్టిండీస్‌తో రెండో టీ20లో 250 పరుగుల లక్ష్యాన్ని ఛేజ్ చేసిన ప్రత్యర్థి విజయం సాధించడంతో సిరీస్ సమమైంది**

**రాంచి, అక్టోబర్ 11:** వెస్టిండీస్‌పై జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో 250 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేజ్ చేసిన ప్రత్యర్థ జట్టు విజయం సాధించడంతో సిరీస్ 1-1తో సమమైంది. ఈ ఓటమితో నిరాశ నెలకొన్నప్పటికీ, భారత యువ బ్యాటర్ ఇషాన్ కిషన్ అరుదైన ఘనత సాధించాడు.




ఈ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ విజయవంతంగా 87 పరుగులు (45 బంతుల్లో, 8 ఫోర్లు, 5 సిక్సర్లు) చేసి జట్టుకు శక్తివంతమైన ఆరంభాన్ని అందించాడు. టీ20ల్లో 250 లేదా అంతకంటే ఎక్కువ లక్ష్యాన్ని ఛేజ్ చేసిన మ్యాచ్‌లో భారత ఆటగాడిగా అతడు అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన ఘనత సాధించాడు. ఓటమి అయినా జట్టుకు మెరుగైన ఆరంభం అందించడం, సిరీస్ నిర్ణయాత్మక మ్యాచ్‌లో ఇషాన్ ఇంకా మంచి ప్రదర్శన చేస్తాడనే అశాభావం అభిమానుల్లో ఉంది.

## ప్రమాదంలో బౌలర్ల కెరీర్

**ఫ్లాట్ పిచ్‌లపై బౌలర్ల పరిస్థితి ఆందోళనకరంగా మారుతోందని కోచ్ గౌతమ్ గంభీర్ వ్యాఖ్య**



**రాంచి, అక్టోబర్ 11:** ఫ్లాట్ పిచ్‌లపై బౌలర్ల పరిస్థితి రోజురోజుకూ ఆందోళనకరంగా మారుతోందని భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ అన్నారు. రాంచి వేదికగా జరిగిన రెండో టీ20లో ఇరు జట్లు కలిపి మొత్తం 501 పరుగులు నమోదు చేవాయని, 38.3 ఓవర్లలోనే 33 సిక్సర్లు బద్ధలయ్యాయ-న్నాడు. ఇలాంటి పిచ్‌ల కారణంగా బౌలర్ల కెరీర్ ప్రమాదంలో పడే అవకాశం ఉందని, బ్యాట్స్‌మెన్‌కు అనుకూలంగా మాత్రమే మైదానాలను సిద్ధం చేయడం క్రికెట్‌కు దీర్ఘకాలంలో మంచిది కాదని గంభీర్ వెలిబుచ్చారు.

## చోళ చీఫ్స్ బోణీ

**ఆర్చరీ ప్రీమియర్ లీగ్‌లో 6–2తో కాకతీయ నైట్స్‌పై చోళ చీఫ్స్ విజయం**



**హైదరాబాద్, అక్టోబర్ 11:** ఆర్చరీ ప్రీమియర్ టీగ్ రెండో సీజన్‌లో చోళ చీఫ్స్ విజయంతో ప్రారంభించింది. కాకతీయ నైట్స్‌పై 6–2 తేడాతో ఘన విజయం సాధించింది. మ్యాచ్‌లో కొలంబియా ఆర్చర్ అలెజాండ్రా ఉసిడ్యియానో అద్భుత ప్రదర్శన కనబరిచి ఎనిమిది బాణాలో పర్ఫెక్ట్ 10 టార్గెట్‌లను సాధించింది. ఆమె భచ్చతత జట్టు విజయానికి కీలకంగా మారింది.

## ఇతరుల జీవితాలపై కామెంట్స్ చేయడానికి మీరెవరు?

**ఆన్‌లైన్ ట్రోలింగ్, బాడీ షేమింగ్‌ను మృణాల్ ఠాకూర్ తప్పుబట్టారు**



**ముంబయి, అక్టోబర్ 11:** సినీ తారలపై సోషల్ మీడియాలో జరుగుతున్న ఆన్‌లైన్ ట్రోలింగ్, బాడీ షేమింగ్‌ను నటి మృణాల్ ఠాకూర్ తీవ్రంగా తప్పుబట్టారు. ఇతరుల జీవితాలపై వ్యాఖ్యానించే హక్కు ఎవరికీ లేదని, ప్రతి ఒక్కరి వ్యక్తిగత ఎంపికలను గౌరవించాలబి ఆమె అన్నాడు. సోషల్ మీడియాలో నెగెటివ్ కామెంట్స్ పల్ల మానసికంగా తీవ్ర ఒత్తడి ఎదురమతుందని, ఇలాంటి ప్రవర్తనను వెంటనే ఆపాలని మృణాల్ కోరారు.

## ఢిల్లీ హైకోర్టులో విజయ్ దేవరకొండకు ఊరట

**పేరు, ఫోటోలు, గొంతు వాడకుండా మధ్యంతర ఉత్తర్వులు**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 11:** నటుడు విజయ్ దేవరకొండకు ఢిల్లీ హైకోర్టులో ఊరట లభించింది. అయన పేరు, ఫోటోలు, గొంతు పంటి వ్యక్తిగత హక్కులను అనుమతి లేకుండా వాడకుండా, డీప్‌ఫేక్ వీడియోలు సృష్టించకుండా మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యాయి. AI సాంకేతికతను దుర్వినియోగం చేసి సెలబ్రిటీల ప్రతిష్ఠకు భంగం కలిగించే ఇలాంటి చర్యలపై కదినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది.

## గ్యాంగ్‌స్టర్ మోడ్‌లోకి నాని

**సుజీత్ దర్శకత్వంలో 'బ్లడీ రోమియో'పై అంచనాలు పెరిగాయి**




**హైదరాబాద్, అక్టోబర్ 11:** నాని, దర్శకుడు సుజీత్ కలయికలో తెలగిష్తున్న కొత్త చిత్రం 'బ్లడీ రోమియో' పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గ్యాంగ్‌స్టర్ నేపథ్యంతో యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెలాకక్తుస్తు ఈ చిత్రంలో నాని కోత్త అవతారంలో కనిపించనున్నాడని చిత్ర వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుగుతుండగా, త్వరలోనే అధికారిక ప్రకటన రానుంది.